# క్రైం కౌంటర్

APTEL/25/A2843

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01    సంచిక : 36    ప్రకాశం, శుక్రవారం 31- 10 - 2025    పేజీలు : 4    వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు


98497 07349


## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో శంకరరావు



వలేటివారిపాలెం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,మండలంలోని పోకూరు డిపప్ స్కూల్ ఆవరణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రమును ఎంపీడీవో శంకర్రావు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో గర్భవంతులు బాలింతలు చిన్నారులకు పౌష్టిక ఆహారాన్నిఅందజేయాలన్నారు. ఆయా రికార్డులను పరిశీలించి సంతృప్తి చేశారు. ఊర్లోకి వెళ్లి రేషన్ను తెచ్చుకోవాలని అంటే ఇబ్బందికరంగా ఉందని, సెంటర్ సమీపంలో రేషన్ తెచ్చుకున్న విధంగా చర్యలను చేపట్టాలని కోరారు. సమయపాలన, చిన్నారుల హాజరు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఇ ఓ ఆర్ డి నారాయణ రావు,అంగన్వాడీ కార్యకర్త ఆశీర్వాదము, ఆయా, హెచ్ మన్న%శీ% మాదవ రావు ఉన్నారు.

## మురుగు కాలువలలో పూడిక తొలగింపు కృషి శ్రీకారం.. ఎంపీడీవో శంకర్రావు



వలేటివారిపాలెం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,మండలంలోని పోకూరు డిపప్ స్కూల్ ఇటీవల కురిసిన వర్షాలకు తరగతి గదులలో అడుగు లోతు మేర నీరు నిల్వ ఉంది. హెచ్ మన్న%శీ% మాదవ రావు బుధవారం, గురువారం ఆయా చేత నీటిని తొలగించామనీ చెప్పారు. ఎంపీడీవో శంకర్రావు, ఇ ఓఆర్ డి నారాయణ పరిశీలించారు. మురుగు కాలువ లలో పూడికను తొలగిస్తామని చెప్పారు. పాఠశాల మరుగుదొడ్లు మరమ్మతులకు గురైన వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్నం మాధవ రావు పాల్గొన్నారు.

## దక్షిణాభిముఖ వీరాంజనేయ స్వామిని తాకిన సూర్య భగవానుడు

క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ ,పట్టణంలో కనిగిరి రోడ్డు నందు ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో వేంచేసియున్న శ్రీ దక్షిణాభిముఖ వీరాంజనేయ స్వామి వారిని కార్తీకమాసం కోటి సోమవారం రోజున సూర్య భగవానుని యొక్క సూర్యకిరణాలు స్వామి వారిని తాకాయి. ఈ దృశ్యాన్ని చూసిన భక్తులు ఎంతో సంతోషించారు. సూర్యదేవుని శిష్యుడైన శ్రీ హనుమాన్ మీద సూర్యకిరణాలు పడ్డాయని ఈరోజు స్వామివారిని దర్శించుకున్న వారికి అన్ని కోర్కెలు నెరవేరుతాయి అని ఆలయ అర్చకులు తెలిపారు.



## వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, ఎమ్మెల్యే ఇంటూరీ నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ దామెర హిమవంశీతో కలిసి మెంథా తుఫాన్ ప్రభావంతో వరదలకు గురైన కందుకూరు పట్టణ ప్రజలకు పట్టణంలోని మూడో నెంబర్ రేషన్ షాప్ వద్ద తుఫాను బాధితులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ తుఫాన్ సంభవించినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందస్తు చర్యలతో ఎక్కువ మొత్తంలో నష్టం లేకుండా తగిన జాగ్రత్తలను తీసుకున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాస కేంద్రాల్లో మూడు పూటల భోజనం, వైద్య సదుపాయాలు కల్పించారు. ఇప్పుడు వారు తిరిగి గృహాలకు చేరిన తర్వాత, వారి అవసరాల కోసం నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.పునరావాస కేంద్రాల లో ఉన్న తుఫాను బాధిత ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం తోపాటు ఐదు రకాల నిత్యావసర వస్తువులు అందజేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. అనూష, తహసిల్దార్ లావణ్య, ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా



శ్రీనివాసరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చెరుకుల వారి వివహ మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా.... చెరుకుల వారి వివహ మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా

తర్లుపాడు మండలం చెన్నారెడ్డిపల్లె గ్రామంలో చెరుకుల వెంకటరెడ్డి,సీతమ్మ గార్ల కుమారుడు వివహ మహోత్సవానికి హాజరుఅయి నూతన వధూవరులు అయిన వేమారెడ్డి,నందీశ్వరి గార్లను ఆశీర్వదించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు...

## పాఠశాల భవనానికి మరమ్మత్తులు ఏవి సార్..



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి వలేటి వారి పాలెం పోకూరి మాల్యాద్రి మండలంలోని పోకూరు డిఫఫ్ పాఠశాలలో స్లాబ్ నుంచి నీరు లీకేజ్ అయి తరగతులు గదులు నిండా వర్షపునీరు సుమారు అడుగు పైగా ఉంది. ఆయాలద్వారా నీటిని రెండు రోజులు నుంచి తొలగించారు. ఇక్కడ 18 మంది విద్యార్థులు ఉన్నారు.విద్యార్థులు,ఉపాధ్యాయులకు ఒకటేమురుగుదొడ్డి ఉంది. అంగన్వాడి కేంద్రం సిబ్బంది కి ఇదే మురుగుదొడ్డిని ఉపయోగించుకుంటున్నారు. పాఠశాల మరమ్మత్తుల దశలో ఉంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు మోకాలీ లోతు నీటిలోనే విధి లేని పరిస్థితులలో రాకపోక లను కాలనీవాసులు, తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల మరమ్మత్తులను చేపట్టాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## రావుల లచ్చమ్మ 15వ వర్ధంతి నివాళులు..సిపిఐ నాయకులు



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,కందుకూరు నుండి ఢిల్లీ స్థాయిలో కమ్యూనిస్టు నాయకుడిగా ఎదగటానికి తోడ్పాటు అందించిన సేవలు మరువలేనివి రావుల వెంకయ్య కందుకూరు అక్టోబర్ 30 కమ్యూనిస్టు భావజాలంతో భర్త అడుగుజాడల్లో నడుస్తూ తాను ఉన్నంతవరకు అదే బాటలో నడిచిన రావుల లక్ష్మి చిరస్మరణీయురాలని మాజీ సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి న్యాయవాది కాట్రగడ్డ అరుణ అన్నారు. ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య సతీమణి రావుల లక్ష్మి 15వ వర్ధంతి గురువారం వెంకయ్య నివాసంలో జరిగింది. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ వెంకయ్య కందుకూరు నుండి ఢిల్లీ స్థాయి వరకు నేతగా ఎదగటానికి వెనుక ఉండి నడిపించిన వ్యక్తి లక్ష్మి అని గుర్తు చేశారు. ప్రజా ఉద్యమాలతో పెన వేసుకున్న కమ్యూనిస్టుల ప్రయాణం సజావుగా సాగాలంటే కుటుంబంలో స్త్రీ పాత్ర చాలా కీలకమైనదని ఆమె అన్నారు. కమ్యూనిస్టు ప్రయాణంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కుటుంబ బాధ్యతలు మోయటంలో స్త్రీలు ముఖ్య పాత్ర పోషించాల్సి ఉంటుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నేతలు మాట్లాడుతూ వెంకయ్య జాతీయస్థాయి నాయకుడిగా ఎదగటానికి గృహిణిగా లక్ష్మీ పాత్ర ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ప్రకాష్ రావు సిపిఐ జిల్లా నాయకులు తూరి ప్రకాష్ రావు కరవ సుబ్బారావు సీనియర్ కామ్రేడ్ ఒలేటి రాఘవులు భార్య కోటేశ్వరమ్మ కందుకూరు సిపిఐ నాయకులు బి సురేష్ బాబు పి బాలకోటయ్య ఆనందమోహన్ చంద్రమోహన్ ఆదినారాయణ లక్ష్మీనారాయణ దుర్గాప్రసాద్ నత్త రామారావు బాల బ్రహ్మాచారి నరసయ్య హరిబాబు పూజల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

గరుగుబిల్లి, అక్టోబరు 30 పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణపై సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డివిజనల్ పంచాయతీ అధికారి ఎం.నాగభూషణరావు హెచ్చరించారు. గురువారం మండలంలోని పెద్దూరు, గరుగుబిల్లి పంచాయతీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మురుగునీరు నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలని, సేకరించిన వ్యర్థాలను చెత్త సంపద కేంద్రాలకు తరలించాలని కోరారు. సచివాలయాల పరిధిలోని సిబ్బంది సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించి సక్ర మంగా విధులు నిర్వహించాలని తెలిపా రు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీవో ఎల్.గోపాలరావు, కార్యదర్శి బి.అప్పారావు ఉన్నారు.





క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా .... రెడ్డి సంక్షేమ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో నవంబర్ 9 వ తారీకు జరగబోవు రెడ్డి కార్తీక వనభోజనాల గోడపత్రిక మరియు కరపత్రములు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి , ఆవిష్కరించడం జరిగింది. కందుల నారాయణ రెడ్డి , మాట్లాడుతూ రేపు 9వ తారీఖు జరగబోయే కార్తీక మాసంలో జరుగు కార్తీక వనభోజనాలకు పట్టణ రెడ్డి బంధువులు పరిసర గ్రామ ప్రాంత రెడ్డి బంధువులందరూ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పేసి తెలియజేశారు ఈ కార్యక్రమంలో నీటి సంఘము అధ్యక్షులు దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, నూనె శ్రీకాంత్ రెడ్డి, మోర వెంకటరెడ్డి ,గుంటక వెంకటేశ్వర్ రెడ్డి, రెడ్డి సంఘం కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి ,కర్ణ నరసింహారెడ్డి ,వెన్న వెంకట రెడ్డి, తిరుమల రెడ్డి రామిరెడ్డి ,గోరంట్ల చిన్న వెంకటరెడ్డి, కందుల లక్ష్మీరెడ్డి ,చదలవాడ రామి రెడ్డి ,కొమ్మిరెడ్డి రామకృష్ణారెడ్డి మరియు రెడ్డి సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది...

## సుంకేసుల గ్రామంలో తాగు నీటి కష్టాలు



క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా.... పెద్దారవీడు మండలం సుంకేసుల గ్రామంలో 7వ వార్డ్, 8వ వార్డులలో గత పది రోజుల నుంచి వాటర్ ట్యాంకర్లు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కోసం ప్రజలు ఎదురుచూడాల్సిన పరిస్థితి వచ్చింది. 7, 8వ వార్డులలో ఉన్న బోరు ని బాగుచేయాలనీ అధికారులకు విన్నవించుకున్న ఇదిగో చేపిస్తాం అదిగో చేపిస్తామంటూ రోజులు గడుపుతున్నారే తప్ప అక్కడ ఉన్న 7,8వ వార్డులో ఉన్న బోరు మాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోయారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవడానికి మాత్రమే అధికారులు చేస్తున్న ఆరోపణ అని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్కడ ఉన్న బోరు ని వెంటనే బాగు చేయాలని 7,8వ వార్డు ప్రజలు కోరుతున్నారు.....

## తుఫాన్ బాధితులకు కూరగాయలు పంపిణీ ఎమ్మెల్యే క్లాస్మేట్స్




క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, ముంథా తుఫాన్ కారణంగా ఇళ్లల్లోకి నీళ్లు ప్రవేశించి, పనులకు వెళ్లలేని పేదలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచనతో వారి క్లాస్మేట్స్ సుమారు 100కు పైగా పేద కుటుంబాలకు కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు చేతుల మీదుగా కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లేశ్వరరావు మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల కోసం, కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం కష్టపడే శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వరరావు మీద గౌరవంతో క్లాస్మేట్స్ పేద ప్రజలకు కూరగాయల పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నం కొండలరావు, బెజవాడ ప్రసాద్, ఉన్నం వీరాస్వామి, ముచ్చు శ్రీను, కొత్తపల్లి సురేష్, మురారిశెట్టి సుధీర్ కుమార్, చక్కా వెంకట కేశవరావు, కోటా కిషోర్ బాబు, ఎమ్మెల్యే క్లాస్మేట్స్ కాకుమాని ప్రవీణ్ కుమార్,కోరుకొండ అంజిబాబు, గల్లా వెంకట ప్రసాద్, పువ్వాడి నరసింగరావు, మద్ది ప్రసాద్, పాలూరి ప్రసాద్, పత్తిపాటి కోదండు, చలంచర్ల రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విభజన హామీలు ఎన్నికలకు ముందు ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## రామాయపట్నం పోర్టు తరలిస్తే ప్రజా ఉద్యమాలు

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు

క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, విభజన హామీల్లో భాగంగా రామాయపట్నం దగ్గర నిర్మించాల్సిన బారీ నౌకా నిర్మాణం దుగ్గరాజు పట్నం తరలించే ప్రయత్నం విరమించుకోకపోతే ప్రజా ఉద్యమం చేపడతామని సిపిఐ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం సహాయ కార్యదర్శి పి బాలకోటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూ రామాయపట్నంలోనే బారీ ఓడరేవు నిర్మాణం చేపడతామని అధికారానికి రాకముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కందుకూరు నియోజకవర్గం ప్రజలకు ఎన్నికల హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారం అందిన తర్వాత నెల్లూరు నాయకుల ఒత్తిడితో భారీ నౌకా నిర్మాణ కేంద్రం దుగ్గరాజు పట్టణంలో నిర్మించే ప్రయత్నం జరుగుతున్నదని ఆయన తెలిపారు. దుగ్గరాజు పట్నం నౌకానిర్మానానికి అనుకూలం కాదని నీతి అయోగ్ గతంలో తిరస్కరించడంతో అప్పట్లో సైలెంట్ గా ఉన్న ముఖ్య నేతలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అడ్డగోలుగా నిర్మాణం చేపట్టాలని ప్రయత్నిస్తే ప్రజా ఉద్యమాలు, కోర్టులను ఆశ్రయిస్తామని అన్నారు. కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలిపితే రామాయపట్నం పోర్టు ప్రకాశం జిల్లాలోకి వెళుతుందన్న ఆలోచనతో నెల్లూరు నేతలు కందుకూరు ప్రకాశం లో కలిపేందుకు వ్యతిరేకిస్తున్నారని ఆయన ఆరోపించారు. కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపకపోతే ప్రజల ఆగ్రహం మరోసారి ప్రభుత్వం చూస్తుందని సురేష్ బాబు తెలిపారు. సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి పి బాలకోటయ్య మాట్లాడుతూ ఒకరిద్దరు రాజకీయ నేతలు తమ



పొలాలు దుగరాజు పట్నం దగ్గర ఉండటంతో రేట్లు పెంచుకునేందుకు రామాయపట్నంలో నిర్మించాల్సిన భారీ నౌక నిర్మాణం దుగరాజు పట్నంలో నిర్మించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడం అనైతికమని ఆయన అన్నారు. రామాయపట్నంలో నౌక నిర్మాణం చేపట్టి కందుకూరు పరిసర ప్రాంతాల నిరుద్యోగులకు లక్ష ఉద్యోగాలు ఇస్తామన్న కూటమి నేతల మాటలు నీటిమూటలుగా మిగులుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చాక రామాయపట్నంలో భారీ నౌక నిర్మాణం తుంగలో తొక్కి మినీ పోర్ట్ నిర్మాణం చేపట్టడం ద్వారా కాపలాకాసే ఉద్యోగాలు కందుకూరు నియోజకవర్గ నిరుద్యోగులకు లభించలేదని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ పేద మధ్యతరగతి వర్గాల నడ్డి విరవటమేనని ఆయన అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎస్టీయూ రాష్ట్ర నేత వై అశోక్ బాబు మృతికి సమావేశం సంతాపం తెలిపింది. కార్యక్రమంలో ఎర్రం శెట్టి ఆనందమోహన్ చంద్రమోహన్ నత్త రామారావు ఆదినారాయణ లక్ష్మీనారాయణ ఉప్పుటూరు మాధవరావు నరసయ్య కోటేశ్వరరావు బాల బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలి -వైఎస్సార్‌సీపీ ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,మొంథా తుఫాను నేపథ్యంలో గత మూడు రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు రైతుల పంటలు నీట మునిగి తీవ్రంగా నష్టపోయారు.పంట నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ శాసన సభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పంట పొలాలను అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యటించి నిష్పక్షపాతంగా పంట నష్టం సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందజేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ వర్షాల వల్ల నియోజకవర్గం లో రైతులకు వ్యాపార వాణిజ్య పంటలతో పాటు కూరగాయ పంటలకు తీవ్రనష్టం వాటిల్లిందని ప్రతి పంట పూర్తిగా నీట మునిగి నష్టం వాటిల్లిందన్నారు. పొగాకు, జామాయిలు, సవక నారుమల్లు ఇతర కూరగాయల పంట తోటలు వందల ఎకరాల్లో నష్టం జరిగినట్లు, పైరు చేలల్లో ఇంకా నీట మునిగి ఉన్నందున పూర్తిగా నీరు తీస్తే గాని నష్టం తీవ్రత చెప్పగలమని రైతులు తన దృష్టికి తెచ్చినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందించాలని దానితోపాటు సబ్సిడీ కింద విత్తనాలు ఎరువులను కూడా సరఫరా చేసి రైతులను ఇతోధికంగా ఆదుకోవాలని కోరారు.

## దయాకర్ కు లగేజ్ కవర్ అందజేత.. డి ఎం రాపూరి శ్రీనివాసులు



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, ఒంగోలు నుండి కందుకూరు వచ్చే ప్రయాణికుడు దయాకర్ లగేజ్ కవర్ (బట్టలు,బంగారు గాజులు)మర్చిపోయారు. డి ఎం రాపూరిశ్రీనివాసులు,హైర్ బస్ డ్రైవర్ ఎండికేరెడ్డి, సెక్యూరిటీ దయాకర్ కు లగేజ్ కవర్ ను సమక్షంలో అందజేశారు.

## సిఐ అన్వర్ భాషా చొరవతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గురువారం రాత్రి ట్రాఫిక్ నిలిచింది. పెద్ద సంఖ్యలో ఆగిన వాహనాలు 108 అంబులెన్స్ సైతం ట్రాఫిక్ జామ్ లో నిలిచింది. సిఐ అన్వర్ భాషా ట్రాఫిక్ ను క్రమబద్ధీ కరించారు.

## పేకాట ఆడుతున్న ఐదుగురు అరెస్టు



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,కోటారెడ్డి నగర్ లో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి పోలీసులు తీసుకున్నారు. రూ 6130/- నగదును సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశామని పట్టణ ఎస్ఐ శివ నాగరాజు తెలిపారు.

## ఎంఈఓ గుండె పోటుతో మృతి



ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,పొన్నలూరు మండలం- ఎంఈఓ -2 గా తన్నీరు హరిబాబు గురువారము సాయంత్రం గుండెపోటుతో సంఘమిత్ర హాస్పిటల్ లో మృతి చెందారు.ఆయన విధులకు హాజరైన నేపథ్యంలో గుండె నొప్పితో బాధపడుతూ ముందుగా కందుకూరులోని ఒక ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందిన అనంతరం ఒంగోలుకు తరలించారు. వైద్య సేవలను పొందుతూ మృతి చెందారు.

# మొంథా తుఫాన్ మిగిల్చిన నష్టం తుఫాన్‌తో దెబ్బతిన్న పంటలు

- వెయ్యి ఎకరాల్లో వరి, 130 ఎకరాల్లో పత్తి..
- ఇంకా ముంపులోనే పొలాలు
- కన్నీరుపెడుతున్న రైతులు
- పంట నష్టం అంచనా వేస్తున్న అధికారులు



పార్వతీపురం, అక్టోబరు 30 మొంథా తుఫాన్ రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. మూడురోజులపాటు కురిసిన భారీ వర్షాలకు వందల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. ఈదురుగాలుల ప్రభావానికి ఉద్యానపంటలు దెబ్బతిన్నాయి. వరి పంట నేలకొరిగింది. జిల్లాలో వెయ్యి ఎకరాల్లో వరి పంటకు, 130 ఎకరాల్లో పత్తికి నష్టం కలిగినట్టు ప్రాథమిక అంచనా. చేతికొచ్చిన పంటలు నీటమునగడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. కళ్లాలు, రోడ్లపై ఆరబెట్టిన మొక్కజొన్న, ధాన్యం తడిసి మొలకలెత్తడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం భరోసా ఇచ్చినప్పటికీ, నేలకొరిగిన వరి చేలుతో దిగుబడి ఎలా ఉంటుందో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి రైతు పరిస్థితి మరీ దారుణంగా ఉంది. కొమరాడ, సాలూరు, కురుపాం, పాచిపెంట తదితర మండలాల్లో పత్తి పూర్తిగా తడిసిముద్దయింది. ఇదే అదునుగా దళారులు దోపిడీకి పాల్పడుతున్నారు. తక్కువ ధరకు ఇస్తేనే పత్తిని కొనుగోలు చేస్తామని వారు చెబుతున్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో వారు అడిగిన రేటుకు పత్తిని రైతులు విక్రయిస్తున్నారు.

ముంపులోనే పంటలు..

మండలంలోని రావుపల్లిలో పంట పొలాలు ఇంకా ముంపులోనే ఉన్నాయి. భారీ వర్షాలకు దేసూరిగెడ్డకు వరద ముంచెత్తింది. దీంతో దాని పరిధిలో ఉన్న సుమారు 100 ఎకరాలకు పైగా వరి పంట ముంపునకు గురైంది. చేతికి అందిన పంటకు నష్టం వాటిల్లిందని రైతులు కన్నీటిపర్యంతమవుతున్నారు.

నాగావళికి వరద

తోటపల్లి సాగునీటి ప్రాజెక్టు పరిధిలోని నాగావళి నదిలో గురువారం వరద ప్రవాహం నెలకొంది. తుఫాన్ కారణంగా ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో నదిలోకి భారీగా వరద వచ్చి చేరుతుంది. నదిలోకి 17,500 క్యూసెక్కులు రాగా, దిగువ ప్రాంతాలకు స్పిల్‌వే గేట్ల నుంచి 11,200 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు. ప్రాజెక్టు పరిధిలో 105 మీటర్లకు గాను 104.03 మీటర్ల నిల్వ సామర్థ్యం ఉంది. ఒడిశాలో అధికంగా వర్షాలు కురిస్తే వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని ప్రాజెక్టు జేఈ బి.కిషోర్‌కుమార్, ఆపరేటర్ కె.రామకృష్ణ తెలిపారు. ప్రాజెక్టు ప్రాంతంలో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. నదీ తీర ప్రాంతవాసులకు అవసరమైన హెచ్చరికలు జారీ చేశారు.

ఐదు మేక పిల్లలు మృతి

తుఫాన్‌తో కురిసిన వర్షాలు, ఈదురుగాలుల కారణంగా ఉదయపురం పంచాయతీ అధ్వాన్నంగూడలో గురువారం ఐదు మేక పిల్లలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన బిడ్డిక వెంకన్న తన ఐదు మేక పిల్లలను ఇంటి గడపలో కట్టాడు. వర్షానికి అవి తడిసిపోయి, గాలులకు తట్టుకోలేక మృతి చెందాయని వెంకన్న రోదిస్తున్నాడు. వాటి విలువ రూ. 50 వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. కోతకు గురైన రోడ్డు.. వర్షాలకు వలసబల్లేరు పంచాయతీ ఆగంగూడ రోడ్డు పూర్తిగా కోతకు గురైంది. దీంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించకపోవడంతో వర్షాలకు కోసుకుపోయిందంటూ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.రైతులు భయపడొద్దు: జేసీతుఫాన్‌తో నష్టాలకు గురైన రైతులు భయపడొద్దని, వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని జాయింట్ కలెక్టర్ యశ్వంత్‌కుమార్ రెడ్డి అన్నారు. పెదపథంలో గురువారం ఆయన పర్యటించి పంట నష్టాన్ని పరిశీలించారు. అధికారుల నుంచి నివేదిక వచ్చిన తదుపరి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందన్నారు. ఏపీఎయిమ్స్ యాప్‌లో పంట నష్టం నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సాలూరు వ్యవసాయాధికారి కె.శిరీష, అధికారులు, టీడీపీ నేత మత్స శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



# పుణ్యక్షేత్రాల సందర్శనలో అపశ్రుతి

జలుమూరు, అక్టోబరు 30 పుణ్యక్షేత్రాల సందర్శనకు వెళ్లిన జిల్లావాసులకు అపశ్రుతి ఎదురైంది. ఉత్తరప్రదేశ్‌లో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో జిల్లాకు చెందిన 16 మందికి గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న వెంటనే కేంద్రపౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు స్పందించారు. వారికి మెరుగైన వైద్యం అందేలా చొరవ చూపారు. వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం జౌన్‌పుర్‌లో గురువారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం సంభవించింది. జిల్లాలోని పలాస, కోటబొమ్మాళి, బ్రాహ్మణతర్లాకు చెందిన 16మంది గాయపడ్డారు. స్థానికులు వారిని సమీప ఆస్పత్రులకు తరలించగా.. చికిత్స పొందుతున్నారు. క్షతగాత్రుల్లో కోటబొమ్మాళి గ్రామానికి చెందిన బోయిన ముత్యాలరావు, ఉషారాణి దంపతులు, జామి కిషోర్ ఉన్నారు. వీరు కొత్తపేట, బ్రాహ్మణతర్లా, పలాస, పార్వతీపురంలో ఉన్న బంధువులతో కలిసి పుణ్యక్షేత్రాల సందర్శనకు వెళ్లారు. మొత్తం 70మంది వెళ్లగా అందులో కొత్తపేట, కొటబొమ్మాళికి చెందిన 40మంది ఉన్నారు. వీరంతా కాశీ-వారణాసిలో తొమ్మిది రోజులు పూజలు చేశారు. అక్కడ నుంచి గురువారం ఉదయం మూడు వాహనాల్లో అయోధ్యకు పయనమయ్యారు. 16 మంది ప్రయాణిస్తున్న ఓ వాహనాన్ని ఉత్తరప్రదేశ్‌లో లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో వాహనంలో ఉన్న 15 మందికి స్వల్పగాయాలయ్యాయి. బ్రాహ్మణతర్లాకు చెందిన వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయని వారితో యాత్రకు వెళ్లిన కోటబొమ్మాళికి చెందిన లాడి వెంకటేశ్వరరావు 'ఆంధ్రజ్యోతి'కి ఫోన్‌లో తెలిపారు.

జలుమూరు మండలం పెద్దదూగాం గ్రామానికి చెందిన పొట్నూరు సత్యనారాయణ, సత్యవతి దంపతులకు కూడా గాయాలయ్యాయి. కోటబొమ్మాళికి చెందిన బంధువులతో కలిసి వీరిద్దరూ ఈ నెల 19న కాశీ పయనమయ్యారు. ప్రస్తుతం వైద్యసేవలు అందడంతో తాము క్షేమంగా ఉన్నట్టు కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు.

పలాస మండలం బ్రాహ్మణతర్లా గ్రామానికి చెందిన పట్నాన వజ్రంమూర్తికి తలపై గాయాలు కాగా, ఆయన భార్య రమాదేవికి చేయి విరిగిపోయింది. ఈ దంపతులిద్దరూ ఈ నెల 18న పలాస నుంచి వారణాసికి రైలులో వెళ్లారు. అక్కడ గయా, ప్రయాగ, కాలభైరవ, అలహాబాద్ క్షేత్రాలను సందర్శించారు. వారణాసి నుంచి అయోధ్యకు వెళ్తుండగా ప్రమాదం జరిగిందని వారి బంధువులకు సమాచారం అందడంతో ఆందోళన చెందుతున్నారు.

కేంద్రమంత్రి భరోసా

ప్రమాద సమాచారం తెలుసుకున్న వెంటనే కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తక్షణ చర్యలు ప్రారంభించారు. ఢిల్లీ నుంచి క్షతగాత్రులను ఫోన్‌లో పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. జౌన్‌పుర్ కలెక్టర్, వారణాసి విమానశ్రయ అధికారులు, వైద్యులతో మాట్లాడారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. క్షతగాత్రుల ఆరోగ్యం మెరుగుపడుతోందని, వారిని సురక్షితంగా స్వస్థలాలకు తరలించేలా ఏర్పాట్లు చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు.

ఈ ఘటనపై జిల్లాఇన్‌చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాదం జరిగిన తీరు.. క్షతగాత్రులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, జిల్లా కలెక్టర్‌తోపాటు.. అయోధ్య, జౌన్‌పుర్ కలెక్టర్‌లతో ఫోన్‌లో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# నల్లవాగులో ట్రాక్టరు నడుపుతున్న మంత్రి బీసీ జనార్దనరెడ్డి



కోవెలకుంట్ల, అక్టోబరు 30 మొంథా తుఫాను ప్రభావంతో గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం అందిస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డి పేర్కొన్నారు. గురువారం మంత్రి బీసీ కోవెలకుంట్ల మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. మండ లంలోని బీజనవేముల, చిన్నకొప్పెర్ల, పెద్దకొప్పెర్ల, వల్లంపాడు, గోవిందిన్నె, కోవెలకుంట్ల గ్రామాల్లో వర్షాలకు నీట మునిగిన వరి, మొక్కజొన్న, మిరప తదితర పంటలను, ఇళ్లను మంత్రి బీసీ పరిశీలించారు. అనంతరం పెద్దకొప్పెర, చిన్న కొప్పెర్ల గ్రామాల మధ్యలో కైప వాగు, చిన్న కొప్పెర్ల, వల్లంపాడు గ్రామాల మధ్య ఉన్న నల్లవాగులను మంత్రి బీసీ, అధికారులను ట్రాక్టర్‌లో ఎక్కిం చుకొని ఆయన స్వయంగా నడుపుతూ వాగులను దాటారు. తమ గ్రామం చుట్టూ వరద నీరు చేరడంతో బయటికి వెళ్లేందుకు వీలు లేదని వల్లంపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కోవెలకుంట్ల పట్టణంలోని స్వామినగర్ కాలనీలో మరుగు నిల్వ చేరుతుందని మంత్రి దృష్టికి తేచ్చారు. నీట మునిగి పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని జాబితా సమగ్రంగా తయారు చేసి ఇవ్వాలని జిల్లా వ్యవసాయాధికారి మద్ది లేటిని ఆదేశించారు. అనంతరం కోవెలకుంట్ల పట్టణంలో పశువైద్య శాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ బుచ్చన్న, వల్లంపాడు సర్పంచ గార్లపాటి జగదీశ్వర్‌రెడ్డి, టీడీపీ నాయకులు శంకర్‌రెడ్డి, గజ్జల హుసేనయ్య, సౌదరదిన్నె సుబ్బారెడ్డి, అమడాల మద్దిలేటి, సుబ్బరాయుడు, శంకర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, లింగాల నాయుడు, ఏవీ సుబ్బారెడ్డి, కంపమల్ల చిన్నసుబ్బారెడ్డి, గుళ్లదుర్తి సుదర్శనరెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, గోవర్ధనరెడ్డి, రవీంద్రనా?థరెడ్డి, శివనాగిరెడ్డి, ఏడీఏ సుధాకర్, పశుసంవర్ధకశాఖ ఏడీ కిశోర్‌కుమార్, వ్యవసాయశాఖ ఏడీ సుధాకర్, ఏవో సుధా కర్‌రెడ్డి, తహసీల్దారు పవనకుమార్‌రెడ్డి, ఎంపీడీవో వరప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో ప్రకాశనాయుడు, సీఐ హనుమంత నాయక్, ఎస్‌ఐలు మల్లిఖార్జునరెడ్డి, భూపాలుడు, రమణయ్య పాల్గొన్నారు.

రవ్వలకొండ డంప్ యార్డు పరిశీలన బనగానపల్లె: పట్టణంలోని రవ్వలకొండలోని డంప్‌యార్డును రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డి గురువారం రాత్రి పరిశీలించారు. డంప్‌యార్డు నిర్వహణను సక్రమంగా నిర్వహించా లని ఈవో సతీశరెడ్డిని ఆదేశించారు. డంప్‌యార్డుకు వచ్చే వాహ నాల రాకపోకలకు సరైన రహదారి మార్గం ఉండేలా ఏర్పాటు చే యాలని మంత్రి అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్ డీఈ నాగశ్రీనివాసులు, ఉపసర్పంచ బురానుద్దీన ఉన్నారు.

# పాడేరు ఘాట్‌లో విరిగిపడిన కొండచరియలతో ధ్వంసమైన రోడ్డు

పాడేరు. అక్టోబరు 30మొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో పలు చోట్ల ఘాట్ రోడ్డులో కొండచరియలు విరిగిపడ్డాయి. పాడేరు ఘాట్ మార్గంలో గురువారం తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడడంతో రోడ్డు ధ్వంసమైంది. అలాగే కృష్ణాదేవిపేట- చింతపల్లి జాతీయ రహదారి రంపుల ఘాట్ రోడ్డులో కొండచరియలు, బండరాళ్లు విరిగిపడ్డాయి. అనంతగిరి మండలంలోని డముకు- నిమ్మలపాడు రోడ్డులోని గొర్రెగుమ్మి గ్రామ సమీపంలో గురువారం ఉదయం కొండచరియలు, మట్టి జారిపడడంతో రోడ్డు మూసుకుపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అయితే అధికారులు యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టడంతో కొద్ది గంటల్లోనే సమస్య పరిష్కారమైంది.

పాడేరు ఘాట్ మార్గం సుమారు 25 కిలోమీటర్లుండగా, దానిలో కేవలం పది కిలోమీటర్ల పరిధిలోనే చెట్లు కూలడం, కొండచరియలు విరిగిపడడం వంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధానంగా అమ్మవారి పాదాలు ప్రాంతం నుంచి వంట్లమామిడి గ్రామం వరకు ఉన్న సుమారు పది కిలోమీటర్ల ఘాట్ మార్గంలోనే ఈ ప్రతికూల పరిస్థితులున్నాయి. గత నాలుగేళ్లుగా ఘాట్‌లో వ్యూపాయింట్, రాజాపురం సమీప ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడిన ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అలాగే వ్యూపాయింట్‌కు సమీపంలో ఉన్న రెండు మలుపులు వద్ద భారీ వర్షం కురిస్తే, వరద నీరు నిల్వ ఉండడంతోపాటు అక్కడి కొండ నుంచి కిందికి మట్టి వచ్చి పడుతుంది. దీంతో ఆ సమయంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాహనాల డ్రైవర్లు అంటున్నారు. ఘాట్‌లో రాజాపురం సమీపంలోనే ఈ సమస్య అధికంగా రాజాపురం గ్రామానికి అటు, ఇటు సుమారుగా కిలో మీటరున్నర దూరంలో ఉన్న పెద్ద కొండ ప్రాంతం నుంచి మట్టి పెళ్లలు విరిగిపడి రోడ్డుపైకి వస్తుంటాయి. దీంతో భారీ వర్షం కురిస్తే ఆ ప్రాంతానికి వచ్చేసరికి డ్రైవర్ చాలా అప్రమత్తంగా ఉంటారు. పాడేరు నుంచి మైదాన ప్రాంతాలకు వెళ్లే క్రమంలో రాజాపురం దాటిన తరువాత ఉన్న కాఫీ తోటల నుంచి వర్షానికి మట్టి రోడ్డుపైకి కొట్టుకు వస్తుంది. ఘాట్‌లో కేవలం పది కిలోమీటర్ల పరిధిలోని ఈ సమస్య ఉంది. కాగా గురువారం



తెల్లవారుజామున పాడేరు ఘాట్ రోడ్డులో వ్యూపాయింట్‌కు సమీపంలో కొండచరియలు విరిగిపడడంతో రోడ్డు ధ్వంసమైంది. అలాగే వ్యూపాయింట్‌కు సమీపంలో విరిగిపడిన కొండచరియల వలన అక్కడ రోడ్డు ధ్వంసం కాగా, అందులోని కొన్నిరాళ్లు కిందన ఉన్న మరో మలుపు వరకు దొర్లాయి. దీంతో అక్కడున్న చెట్లు కూలిపోయి రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. అయితే రాత్రుళ్లు ఘాట్ మార్గంలో రాకపోకలు నిలిపివేయడంతో ఎటువంటి నష్టం జరగలేదు.

రంపుల ఘాట్ రోడ్డులో.. గూడెంకొత్తవీధి: కృష్ణాదేవిపేట- చింతపల్లి జాతీయ రహదారి రంపుల ఘాట్ రోడ్డులో కొండచరియలు, బండరాళ్లు పడుతున్నాయి. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. రాజమహేంద్రవరం నుంచి రంపుల ఘాట్, చింతపల్లి, పాడేరు, అరకులోయ మీదుగా విజయనగరం వరకు జాతీయ రహదారి 516-ఈ నిర్మాణం జరుగుతోంది. రంపుల ఘాట్‌లో కొండలను తొలిచి రహదారిని నిర్మించారు. కొన్ని చోట్ల రక్షణ గోడ ఓ మాదిరి ఎత్తు వరకు నిర్మించారు. ఘాట్‌లో 80శాతం రహదారిని ఆనుకుని ఉన్న కొండ వద్ద ఎటువంటి రక్షణగోడ లేదు. మొంథా తుఫాన్ ప్రభావం వలన కురుస్తున్న వర్షాలకు కొండచరియలు, బండరాళ్లు రహదారిపై పడుతున్నాయి. గురువారం తెల్లవారుజామున రంపులఘాట్ రోడ్డులో పలు చోట్ల కొండచరియలు రహదారిపై పడ్డాయి.అనంతగిరిలో..అనంతగిరి: మండలంలోని డముకు- నిమ్మలపాడు రోడ్డులోని గొర్రెగుమ్మి గ్రామ సమీపంలో గురువారం ఉదయం కొండచరియలు, మట్టి జారిపడడంతో రోడ్డు మూసుకుపోయింది. అనంతగిరి ఎస్‌ఐ డి.శ్రీనివాసరావు వెంటనే స్పందించి ఎక్స్‌కవేటర్‌తో వాటిని తొలగించారు. దీంతో రాకపోకలకు మార్గం సుగమమైంది.తుఫాన్ నష్టంపై ప్రాథమిక అంచనామొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో ఏర్పడిన నష్టంపై అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. గురువారం నాటికి 554 పెంకుటిళ్లు దెబ్బతిన్నట్టు గుర్తించారు. 150 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్టు అంచనా వేశారు. 56 పశువులు మృతి చెందాయని గుర్తించారు. అలాగే వివిధ ప్రాంతాల్లో 40 చెట్లు, 90 వరకు విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. రోడ్లు, భవనాల శాఖకు చెందిన సుమారుగా 126 కిలో మీటర్ల పరిధిలో రోడ్లు ధ్వంసమయ్యాయని, వాటి నష్టం విలువ రూ.958 లక్షలు ఉంటుందని గుర్తించారు. 19 చోట్ల పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి 891 మందిని తరలించి అవసరమైన సదుపాయాలు కల్పించారు. తుఫాన్ బాధితులకు ఉచిత రేషన్‌తో పాటు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా రూ.కోటి 20 లక్షలు నష్టం వాటిల్లినట్టు ప్రాథమిక అంచనా వేశారు.

# సినిమా



## మరికొన్ని గంటల్లో నిశ్చితార్థం..

టాలీవుడ్ లో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్స్ హీరోల్లో ఒకరైన అల్లు శిరీష్ త్వరలోనే పెళ్లిపీటలెక్కనున్నాడు. నైనికా అనే అమ్మాయితో కలిసి కొత్త జీవితానికి శ్రీకారం చుట్టనున్నాడు. కొద్ది రోజుల క్రితం అల్లు శిరీషే స్వయంగా ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. తాను నైనికా అనే అమ్మాయిని ప్రేమిస్తున్నాను అని, ఇంట్లో ఒప్పుకున్నారని, త్వరలోనే నిశ్చితార్థం చేసుకోబోతున్నాం అని ట్వీట్ చేశాడు. అందులో ఎంగేజ్మెంట్ డేట్ కూడా అనౌన్స్ చేశాడు. అయితే తనకు కాబోయే భార్య ఫేస్ మాత్రం రివీల్ చేయలేదు అల్లు శిరీష్. అయితే ఇటీవల అల్లు వారింట్లో జరిగిన దీపావళి సెలబ్రేషన్స్ లో నైనికా కూడా సందడి చేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు కూడా నెట్టింట వైరల్ గా మారాయి.కాగా అల్లు శిరీష్- నైనికాల నిశ్చితార్థం శుక్రవారం (అక్టోబర్ 31)న జరగాల్సి ఉంది. హైదరాబాద్ లోని తమ సొంతింట్లోనే ఈ గ్రాండ్ ఎంగేజ్మెంట్ వేడుకకు ప్లాన్ చేశారు. ఇందుకోసం అట్టహాసంగా ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. అయితే మరికొన్ని గంటల్లో ఎంగేజ్మెంట్ జరగనుండగా అల్లు శిరీష్ తన ఇన్ స్టా గ్రామ్ స్టోరీస్ లో షేర్ చేసిన ఒక పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. వర్షం పడుతుండగా ఎంగేజ్మెంట్ డెకరేషన్ వర్క్ ఫొటో తీసిన శిరీష్.. 'చలికాలంలో అవుట్‌డోర్ నిశ్చితార్థం ప్లాన్ చేశాను%ొ% కానీ వాతావరణం, దేవుడికి వేరే ప్లాన్స్ ఉన్నాయ్' అని రాసుకొచ్చారు. దీంతో ఈ పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది.కాగా అల్లు శిరీష్ ఎంగేజ్మెంట్ వేడుకను గ్రాండ్ గా ప్లాన్ చేశారట. అవుట్‌డోర్‌లో, వెన్నెల వెలుతురులో స్టేజ్ ఏర్పాటు చేయాలని ప్లాన్ చేశారట. కానీ మోథా తుఫాన్ ప్రభావంతో హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఎంగేజ్మెంట్ ఏర్పాట్లకు తీవ్ర ఆటంకం కలుగుతోందట. వర్షం తగ్గిపోయి వాతావరణం సహకరిస్తే ఔట్‌డోర్‌లోనే ఎంగేజ్మెంట్ వేడుక నిర్వహించే అవకాశం ఉ ందని తెలుస్తోంది. ఒక వేళ వర్షాలు ఆగకపోతే సింపుల్‌గా ఇంట్లోనే కుటుంబ సభ్యుల మధ్య నిశ్చితార్థం జరగనుందని సమాచారం. ఈ వేడుకకు కేవలం అల్లు, మెగా కుటుంబ సభ్యులు, నైనికా ఫ్యామిలీ మాత్రమే హాజరుకానున్నారని సమాచారం.





## తియ్యని శత్రువు..

కాల్షియం శరీరానికి చాలా ముఖ్యమైన ఖనిజం. ఇది ఒంట్లో ఎముకలు, దంతాలను బలంగా ఉంచడమే కాకుండా రక్తపోటు, కండరాల నియంత్రణ, కణాల పనితీరును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. అయితే ఎముకలను బలహీనపరిచే కొన్ని ఆహారాలు ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

శీతల పానీయాలు (సోడా)

ముఖ్యంగా శీతల పానీయాలను నేటి కాలంలో చిన్నా పెద్దా అందరూ ఇష్టపడతారు. అయితే ఇవి తాగడం వల్ల ఒంట్లో కాల్షియం లోపానికి కారణమవుతాయి. ఈ పానీయాలలో ఫాస్పోరిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం శోషణను నిరోధిస్తుంది. దీని కారణంగా ఎముకలు క్రమంగా బలహీనపడతాయి. కాబట్టి శీతల పానీయాలు తాగడం తగ్గించాలి.

రెడ్ మీట్, ప్రాసెస్ చేసిన మాంసం

ఎర్ర మాంసం (మేక మటన్), ప్రాసెస్ చేసిన మాంసం (ఉదా. సాసేజ్, బేకన్, హాట్ డాగ్స్) తీసుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ సమస్యలు వస్తాయి. ఇది ఎముకలపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఈ పదార్థం శరీరంలో కాల్షియం శోషణను ప్రభావితం చేస్తుంది. దీని కారణంగా ఎముకల ఆరోగ్యం క్షీణిస్తుంది.కేకులు, క్యాండీలు, కుకీలు

కేకులు, క్యాండీలు, కుకీలు వంటి తీపి, ప్రాసెస్ చేసిన బేకరీ ఆహారాల్లో శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి కాల్షియం శోషణకు ఆటంకం కలిగిస్తాయి. ఈ ఆహారాలు శరీరంలో మంటను కలిగిస్తాయి. అవి ఎముకలను బలహీనపరుస్తాయి. అందుకే తీపి ఆహారాలకు దూరంగా ఉండాలి.

టీ, కాఫీ


టీలో కెఫిన్ ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం శోషణను తగ్గిస్తుంది. మీరు ఎక్కువగా టీ తాగితే మీ ఎముకల ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. టీ లేదా కాఫీ అధికంగా తీసుకోవడం వల్ల ఎముకల నుంచి కాల్షియం తగ్గుతుంది. ఇది ఎముకలను బలహీనపరుస్తుంది. కాబట్టి టీ, కాఫీ తాగడం తగ్గించి, నీళ్లు, ఇతర కాల్షియం అధికంగా ఉండే పానీయాలు తీసుకోవాలి.

ఆల్కహాల్

ఆల్కహాల్ తాగడం వల్ల ఎముకలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆల్కహాల్ శరీరంలో కాల్షియం శోషణను తగ్గిస్తుంది. ఇది మీ ఎముకలను బలహీనపరుస్తుంది. ఇది పెళుసు ఎముకలకు కారణమవుతుంది. ఎముక పగుళ్ల రేటు పెరుగుతుంది. మీకు బలమైన ఎముకలు కావాలంటే మద్యం సేవించడం వెంటనే మానేయాలి.

నూనె పదార్థాలు

సమోసాలు, వేయించిన చికెన్, బజ్జీ వంటి నూనె పదార్థాలు రుచికి భలేగా ఉంటాయి. వీటిల్లోని కొవ్వు , అసమతుల్య కొవ్వులు శరీరంలో వాపుకు కారణమవుతాయి. దీనివల్ల శరీరంలో కాల్షియం శోషణ తగ్గుతుంది. ఎముకలు బలహీనపడతాయి. ఈ ఆహారాల వినియోగాన్ని కనిష్టంగా తగ్గించాలి. బదులుగా తేలికపాటి ఆహారం తీసుకోవాలి. తద్వారా మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.



## ఓ సారీ మీరూ ట్రై చేయండి

నేచర్ మ్యాగజైన్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం ప్రకారం.. అరటిపండ్లు, మిరియాలు కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి భలేగా పనిచేస్తాయని వెల్లడించింది. దీనిని తినడం వల్ల ఆరోగ్యంగా ఉండటమే కాకుండా కొవ్వు కాలేయ సమస్యలతో బాధపడేవారికి ఇది అద్భుత సంజీవని. ఈ సమస్యలతో బాధపడేవారు క్రమం తప్పకుండా అరటిపండ్లను మిరియాలతో కలిపి తీసుకోవడం వల్ల సమస్య నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది.

ఫ్యాటీ లివర్ అనేది ప్రాథమికంగా నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్. మద్యం తాగని వారిలోనూ ఈ రకమైన సమస్య పెరుగుతోంది. ఇటీవల, ఢిల్లీలోని ఎయిమ్స్ నిర్వహించిన సర్వే ప్రకారం మన దేశంలో 38.6 శాతం మందికి ఈ రకమైన ఫ్యాటీ లివర్ సమస్య ఉందని తేలింది. వృద్ధులతోపాటు యువకులు కూడా ఈ సమస్యతో బాధపడుతున్నట్లు వెల్లడించింది. చాలా మందికి ఫ్యాటీ లివర్ ఉన్నట్లు నిర్ధారణ అవుతున్నట్లు వైద్యులు సైతం చెబుతున్నారు. చాలా మంది సకాలంలో ఈ వ్యాధి గుర్తించడం లేదు.

అరటిపండ్లలో విటమిన్ %దీ%6, విటమిన్ సి, డోపమైన్ యాంటీఆక్సిడెంట్లు ఉ ంటాయి. ఇవన్నీ కాలేయంలో పేరుకుపోయిన హానికరమైన పదార్థాలను తొలగిస్తాయి.

## సౌతాఫ్రికాతో ఫైనల్‌కు రెడీ..

గురువారం జరిగిన మహిళల వన్డే ప్రపంచ కప్‌లో ఏడుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఆస్ట్రేలియాను ఐదు వికెట్ల తేడాతో ఓడించి భారత్ ఫైనల్‌లోకి ప్రవేశించింది. డివై పాటిల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ 48.3 ఓవర్లలో 5 వికెట్లకు 339 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. జెమిమా రోడ్రిగ్స్ 127 పరుగులతో, అమన్‌జోత్ కౌర్ 15 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు.

రిచా ఘోష్ 26 పరుగుల వద్ద అవుట్ అయింది. అన్నాబెల్ సదర్లాండ్ బౌలింగ్ లో కిమ్ గార్త్ క్యాచ్ ఇచ్చి ఔట్ అయింది. ఆమె హర్మన్‌ప్రీత్ కౌర్ (89 పరుగులు) ను కూడా అవుట్ చేసింది. స్మృతి మంధాన 24 పరుగుల వద్ద, షెఫాలి వర్మ 10 పరుగుల వద్ద ఔట్ అయ్యారు. ఇద్దరినీ కిమ్ గార్త్ అవుట్ చేశాడు. దీప్తి శర్మ (24 పరుగులు) రనౌట్ అయింది.

ఆస్ట్రేలియా తరపున ఫోబ్ లిచ్‌ఫీల్డ్ 119, ఎల్లీస్ పెర్రీ 77, ఆష్లీ గార్డనర్ 63 పరుగులు చేశారు. భారత్ తరఫున స్పిన్నర్లు శ్రీ చరణి, దీప్తి శర్మ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. క్రాంతి గౌర్, అమంజోత్ కౌర్, రాధా యాదవ్ చెరో వికెట్ తీసుకున్నారు. ముగ్గురు బ్యాట్స్‌మెన్ కూడా రనౌట్ అయ్యారు.రెండు జట్ల ప్లేయింగ్-11..

భారత్: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన, షెఫాలీ వర్మ, అమంజోత్ కౌర్, జెమిమా రోడ్రిగ్జ్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), దీప్తి శర్మ, రాధా యాదవ్, క్రాంతి గౌర్, శ్రీ చరణి, రేణుకా సింగ్ ఠాకూర్.

ఆస్ట్రేలియా: అలిస్సా హీలీ (కెప్టెన్ మరియు వికెట్ కీపర్), ఫోబ్ లిచ్‌ఫీల్డ్, ఎల్లీస్ పెర్రీ, బెత్ మూనీ, అన్నాబెల్ సదర్లాండ్, ఆష్లీ గార్డనర్, తహ్లియా మెక్‌గ్రాత్, కిమ్ గార్త్, సోఫీ మోలినెక్స్, అలానా కింగ్, మేగాన్ షట్.



## 9 నెలల్లో 2 ఐసీసీ ట్రోఫీలే సాక్ష్యం: ద్రవిడ్

భారత మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మపై ప్రశంసలు కురిపించారు. "టీ20 క్రికెట్ పట్ల జట్టు విధానాన్ని రోహిత్ పూర్తిగా మార్చాడు" అని ఆయన అన్నారు. రోహిత్ కెప్టెన్ అయ్యి కోచ్‌గా బాధ్యతలు స్వీకరించినప్పుడు, ఇద్దరూ జట్టు బ్యాటింగ్ శైలిని మరింత దూకుడుగా, నిర్భయంగా, అధిక స్కోరింగ్ శైలిగా మార్చాలని నిర్ణయించుకున్నాడని ద్రవిడ్ వివరించారు. రోహిత్ శర్మ కెప్టెన్సీలో భారత్ తొమ్మిది నెలల్లో రెండు ఐసీసీ ట్రోఫీలను గెలుచుకుంది. భారత జట్టు 2024 జూన్‌లో టీ20 ప్రపంచ కప్‌ను, 2025 మార్చిలో ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌ను గెలుచుకుంది. "నేను రాకముందు ఏం జరిగిందో నేను మాట్లాడలేను" అని రాహుల్ ద్రవిడ్ ఒక ఇంటర్వ్యూలో అన్నారు. "కానీ నేను వచ్చినప్పటి నుంచి రోహిత్‌తో మా సంభాషణలు ఎల్లప్పుడూ మరింత దూకుడుగా క్రికెట్ ఆడటం గురించే ఉన్నాయి. ఆట ఆ దిశగా సాగుతుందని మేం చూసినందున దీన్ని మొదటి నుంచీ అమలు చేశాం. ఈ క్రెడిట్‌కు రోహిత్ అర్హుడు" అంటూ చెప్పుకొచ్చాడు.

భారత బ్యాటింగ్ ఇప్పుడు ప్రపంచానికి కొత్త బెంచ్‌మార్క్‌గా మారింది. భారత టీ20 బ్యాటింగ్ ఇప్పుడు ప్రపంచానికి కొత్త బెంచ్‌మార్క్‌గా మారిందని ద్రవిడ్ అన్నారు. ఈ విధానాన్ని మనం కొనసాగించినందుకు నేను సంతోషంగా ఉన్నాను. నేడు, భారత టీ20 బ్యాటింగ్ వేరే స్థాయిలో ఉంది. జట్టు దాదాపు 300 పరుగులు చేస్తుంది. మిగిలిన ప్రపంచం ఇప్పుడు భారతదేశంతో సరిపెట్టుకోవడానికి ప్రయత్నిస్తోంది. గత 3-4 సంవత్సరాలలో, ఇతర జట్లు కూడా మనం భారతదేశం లాగా ఆడాలని చెబుతున్నాయని తెలిపాడు."కోచ్‌లు వాతావరణాన్ని మాత్రమే సృష్టిస్తారు" అని రాహుల్ ద్రవిడ్ అన్నారు. కోచ్‌లు వాతావరణాన్ని మాత్రమే సృష్టిస్తారని, కానీ మైదానంలో రిస్క్ తీసుకునేది ఆటగాళ్లేనని అన్నారు. క్రెడిట్ ఆటగాళ్లకు, కెప్టెన్‌కు చెందుతుంది. మనం వారికి ఆత్మవిశ్వాసం ఇవ్వగలం, కానీ ఆడటం, పెద్ద షాట్లు కొట్టడం వారి ఇష్టం అంటూ చెప్పుకొచ్చాడు.

కోచ్ రాహుల్ ద్రవిడ్, రోహిత్ శర్మ జోడీ 2024లో భారతదేశాన్ని టీ20 ప్రపంచ కప్ విజయానికి నడిపించింది. భారత జట్టు దక్షిణాఫ్రికాను 7 వికెట్ల తేడాతో ఓడించిన సంగతి తెలిసిందే.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .H.NO. 1-94, NEKUNAMPURAM, POKUR, PRAKASAM, ANDHRA PRADESH - 523113.. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.